www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 27 సెప్టెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-159 | పేజీలు - 4 వెల రూ. 5/-


Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## కమలం వాడింది!

### మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు పేరుతో రాజకీయం చేయాలని చూస్తున్న రాజగోపాల్‌రెడ్డికి చుక్కెదురు

## భారీగా టీఆర్ఎస్‌కు వలసలు

### బిత్తరపోతున్న ఈటల, గోపాల్



టీఆర్ఎస్‌లోకి అజిలాపురం సర్పంచ్, నాయకులు, గ్రామ ప్రజలు

- తెలంగాణను తెచ్చింది కేసీఆరే : ఈటల
- హుజూరాబాద్ బై పోల్ వలే ఊపు తెచ్చేందుకు ఈటల ఆపసోపాలు
- మునుగోడు ఇంఛార్జ్‌గా విఫలమౌతున్న వివేక్
- స్టీరింగ్ కమీటీలో లుకలుకలు, వర్గ పోరుకు ఆద్యం
- బీజేపీకి తలనొప్పిగా మారిన సెటిలర్స్



దక్షిణాది రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవాలని తహతహలాడుతున్న బీజేపీ అధిష్టానం రాజగోపాల్‌రెడ్డి రూపంలో టప్పటడుగు వేస్తుంది. సిద్ధాంతాలను పక్కకు పెట్టి వలసవచ్చిన నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి పావులు కదుపుతుంది. ఇందులో రాజగోపాల్‌రెడ్డి, డి.కే అరుణ మినహా మిగతా నాయకులంతా టీఆర్ఎస్ పార్టీ నుంచి వలస వచ్చినవారే ఉన్నారు. వీరంతా అధికార దాహంతో కొట్టుమిట్టాడుతూ, అవినీతి అక్రమాలకు పాల్పడి ఆస్తులను కాపాడుకోవడానికి బీజేపీలో చేరారు. ఇంతటితో ఆగకుండా నికార్సైన బీజేపీ కార్యకర్తలను పక్కన బెట్టి, వారి వెంటబెట్టుకొని వలస వచ్చిన భజన బ్యాచ్‌ను ప్రోత్సహించడంతో గ్రూప్ రాజకీయాలకు ఆద్యం పోసినట్లయింది. ఇదంతా గమనిస్తున్న బీజేపీ అధిష్టానం పునరాలోచనలో పడినట్లు తెలుస్తుంది. రాజగోపాల్‌రెడ్డి ఓటమి సూచనలు కనిపించడంతో తప్పు చేశామా ! అన్నట్లు సందిగ్గంలో పడింది.

> కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లాంటి పచ్చి మోసకారిని నమ్మి బీజేపీ పార్టీ బొక్కబోర్ల పడబోతుంది. డబ్బుతో ఓట్లను కొనవచ్చనే ఒకే ఒక ఎజండాతో ముందుకు వస్తున్న నీచ రాజకీయ నాయకుడిని ఓడించాలని మునుగోడు ప్రజలు కోరుకుంటున్నారు.

**నల్లగొండ, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** ఓ దిక్కు టీఆర్ఎస్‌లో చేరికలు ఊపందుకుంటున్న వేళ, బీజేపీలో లుకలుకలు మొదలైయ్యాయి. సోమవారం అజ్జిలాపురం గ్రామ ప్రజలు, సంబంధిత గ్రామ సర్పంచ్‌తో కలిసి టీఆర్ఎస్ పార్టీ మునుగోడు ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ చేరికల కార్యక్రమం కూసుకుంట్ల నివాసం, కొత్తపేటలో జరిగింది. ఈ సమావేశంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలలో నుంచి




కాంగ్రెస్ కార్యకర్తలే బీజేపీ కార్యకర్తలుగా...

టీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, అభివృద్ధిని కాంక్షించి టీఆర్ఎస్‌కు ఓటు వెయ్యాలని 3లో

## తెలంగాణలో కరెంటు కష్టాలకు చరమగీతం

### అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన కరెంటు

- వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్
- వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం 36,890 కోట్ల సబ్సిడీ
- 37,099 కోట్లతో సరఫరా పంపిణీ వ్యవస్థల పటిష్టం
- విద్యుత్ వ్యవస్థపై ప్రభుత్వం వివరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు దార్శనికతో వ్యవసాయ అనుకూల విధానాలతో గత ఎనిమిది సంవత్సరాలల్లో వ్యవసాయ స్వరూపం మారిపోయింది. విద్యుత్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్రం ఏర్పడిన ఆరు నెలలలో రైతులకు నాణ్యమైన 9 గంటల కరెంటును అందుబాటులోకి తెచ్చారు. 2018 జనవరి 1 నుండి వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు పథకాన్ని అమల్లోకి తెచ్చారు. దేశంలో 24 గంటల పాటు 26.96 లక్షల వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడే నాటికి పగటిపూట మూడు గంటలు, రాత్రిపూట మూడు గంటలు విద్యుత్‌ను కూడా ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితుల 3లో

## రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలి

### ఎంపి కోమటిరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్ మెంట్ వెంటనే మార్చాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై భువనగిరి కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ నిరసనలో బాధితులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... రీజినల్ రింగ్ రోడ్డు సర్వే నిర్వహిస్తే అడ్డుకుంటామన్నారు. హద్దురాళ్లు నాటితే తొలగించాలన్నారు. కేసీఆర్ ఒక్కడు బాగుంటే అది బంగారు తెలంగాణ కాదన్న ఆయన... పేదల ఆస్తులు కాపాడినప్పుడే బంగారు తెలంగాణా అవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ భూముల నుంచే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించేలా చూడాలని కోరారు. రెండు మూడు కోట్లకు ఎకరం భూమి విలువ ఉందని, ఆ విధంగానే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## శ్రీశైలంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక పూజలతో ఉత్సవాలకు శ్రీకారం

**శ్రీశైలం, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** శ్రీశైలం మహాక్షేత్రంలో దసరా మహోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఉదయం యాగశాల ప్రవేశం, గణపతి పూజ అనంతరం అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో లవన్న దంపతులు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శిల్పా చక్రపాణి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అక్టోబర్ 5వ తేదీతో దసరా ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు, వాహనసేవలు, అమ్మవారికి నవదుర్గ అలంకరణలు చేయనున్నారు.

## రెచ్చిపోయిన సైబర్ కేటుగాళ్లు

- రాచకొండ సిపి పేరుతో నకిలీ వాట్సాప్ సృష్టి
- కేటుగాళ్లను పట్టుకునే పనిలో పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోయారు. ఏకంగా రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ఫోటోతో ఫేక్ వాట్సాప్ డీపీని క్రియేట్ చేశారు. ఆ నంబర్ నుంచి ప్రజలకు మెసేజ్ లు చేస్తూ, మోసం చేసేందుకు యత్నిస్తున్నారు. ఈనేపథ్యంలో రాచకొండ సీపీ మహేష్ భగవత్ స్పందించారు. 87647 47849 నంబర్ తో ఫేక్ వాట్సాప్ డీపీని సైబర్ దొంగలు సృష్టించారని వెల్లడించారు. ఈ వాట్సాప్ నంబర్ నుంచి వస్తున్న మెస్సేజ్ లను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. నిందితున్ని పట్టుకునే పనిలో సైబర్ టీం ఉందని తెలిపారు. గతంలోనూ సైబర్ కేటుగాళ్లు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ఫొటోతో ఫేక్ 3లో

## రూరల్ టెక్నాలజీ పాలసతో ద్వితీయశ్రేణి నగరాలకు మేలు



- జిల్లా కేంద్రాల్లో ఐటి సెంటర్లకు ప్రాధాన్యం
- ఆదిలాబాద్ బీడీ ఎన్టీ ల్యాబ్‌ను సందర్శించిన కేటీఆర్
- ఎస్సీ,ఎస్టీ కోర్టులను బదిలీ చేయకుండా చూడాలని లాయర్ల వినతి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** ఆదిలాబాద్ జిల్లాలో త్వరలోనే ఐటీ పార్కును ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లోని బీడీ ఎన్టీ ల్యాబ్‌ను కేటీఆర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీ ఉద్యోగులతో కేటీఆర్ మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న రూరల్ టెక్నాలజీ పాలసీ వల్ల ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్ లాంటి నగరాల్లో ఇప్పటికే ఐటీ పార్కులను ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఐటీ రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. ఆదిలాబాద్ లాంటి పట్టణాలకు ఐటీ 3లో

## చురుకుగా అంబేడ్కర్ విగ్రహ పనులు

### ప్రత్యేక వాహనాల్లో బూట్ల తరలింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** హైదరాబాద్ మహానగరంలోని ఎన్టీఆర్ పార్÷-క సమీప స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం నిర్మాణ పనులు చకాచకా సాగుతున్నాయి. హుస్సేన్‌సాగర్ ఒడ్డున ఎన్టీఆర్ గార్డెన్స్ సమీపంలో రూ.150 కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నారు. ఈ భారీ విగ్రహంలో భాగమైన అంబేడ్కర్ బూట్లను ఇటీవలే హైదరాబాద్ కు తరలించారు. అంబేడ్కర్ భారీ విగ్రహానికి అమర్చనున్న ఈ బూట్లు ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారాయి. వీటిని ఢిల్లీలో తయారు చేయించి ప్రత్యేక వాహనాల్లో నగరానికి తీసుకొచ్చారు. మొత్తం విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా... ఈ ఒక్క బూట్ల ఎత్తే 12అడుగుల ఎత్తు ఉండడం స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. అయితే ఈ విగ్రహ తయారీకి 791 టన్నుల స్టీలు, 9 టన్నుల కంచు ఉపయోగించినట్టు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా మొత్తం విగ్రహం పూర్తి కావడానికి దాదాపు మూడు నెలలు పడనున్నట్టు సమాచారం.

## చాకలి ఐలమ్మకు తమిళిసై నివాళి

### ఆమె పోరాటం నేటితరానికి స్ఫూర్తి అని వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని గవర్నర్ తమిళి సై అన్నారు. నిజాం నవాబు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్పయోధురాలని కొనియాడారు. పీడిత ప్రజల కోసం ఎనలేని పోరాటం చేసిన మహిళ చాకలి ఐలమ్మ అని, ఆమె త్యాగం ఎంతో గొప్పదని గవర్నర్ తమిళి సై పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఆమె విగ్రహానికి గవర్నర్ తమిళ సై నివాళు లర్పించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రభుత్వ వేడుకలకు గవర్నర్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ట్యాంక్ బండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి గవర్నర్ తమిళి సై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ ఆమెజీవితం నేతరాలకు స్ఫూర్తి కావాలన్నారు. ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

## ఎమ్మెల్సీ కవితతో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గారెత్ విన్ ఓవెన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ కవిత.. పలు అంశాలను చర్చించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధితో పాటు పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## సంపాదకీయం

### విభజన సమస్యలపై కేంద్రం చిత్తశుద్ది ప్రదర్శించేనా? !

సమర్థుడైన నేత సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తాడు..మోడీ మాత్రం సమస్యను చూపి ఎదుటి వారిలో సందేహాలు కల్పిస్తాడు. దానిని అగ్గిలా రాజేస్తాడు. ఆ అగ్గితో చలి కాచుకుంటాడు. తాను ఎవరివైపో చెప్పకుండా చిత్రంగా వ్యవహరిస్తాడు. ఇందుకు అనేక సంఘటనలు కళ్లముందు ఉన్నా ఎపి విభజన సమస్యలను మాత్రం ఎనిమిదేళ్లుగా పరిష్కరించకుండా..రెండు రాష్ట్రాల మధ్య ఆజ్యం పోస్తూనే ఉన్నారు. అటు బిజెపి నేతలు ఇందులో సమిధలుగా మారుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి ఎనిమిదేండ్లయినా విభజన సమస్యలపై కేంద్రంలోని మోదీ సర్కారు పరిష్కరించలేక పోగా...ఎదురుదాడి చేస్తోంది. విభజన చట్టం ప్రకారం సంస్థలను విభజించి, ఆస్తులను పంపిణీ చేయాల్సిన కేంద్రం అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నది. ఇప్పటి వరకు విభజన సమస్యలపై 25 సార్లు సమావేశాలు జరిగాయంటే..కనీసం కొన్నయినా పరిష్కారం కావాలి. కానీ అలా జరగడం లేదు. మీరే తేల్చుకోండన్న పద్దతిలో కేంద్రం కప్పదాటు వ్యవహారం చేస్తోంది. ఈ ఏడాదిలోనే మూడుసార్లు భేటీ అయ్యారు. ఈ నెల 27న నాలుగోసారి సమావేశం కాబోతన్నారు. ఈ సమావేశంలో అయినా సమస్యలపై స్పష్టతతో వ్యహరిస్తే మంచిది. ఇరు రాష్ట్రాల మధ్య మరింత ఆజ్యం పోయకుండా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తుందా లేదా అన్నది చూడాలి. విభజన చట్టంలోని మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాల్సిన కేంద్రం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ఫలితంగా షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన అపరిష్కృతంగా ఉడిపోయింది. నిజానికి విభజన సమయంలో చేసిన హడావిడి కారణంగా ఇరు రాష్ట్రాలు నష్టపోయాయి. ఆదరాబాదరా నిర్ణయాల తో ప్రజలు నష్టపోయారు. చట్టంలో పొందుపరచని సంస్థలతోపాటు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగరేణి, సింగరేణికి చెందిన హెవీ మెషినరీ లిమిటెడ్ సంస్థలపై పీటముడి కొనసాగుతున్నదని తెలంగాణ వాది స్తోంది. పోలవరం, విద్యుత్ బకాయిలు, ఆస్తులు తదితర అంశాలపై ఎపి ఎత్తిచూపుతోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఆస్తుల్లో తమకు వాటా కావాలని ఏపీ తిరకాసు పెట్టింది. చట్టం ప్రకారం ఎలా ముందుకు వెళ్లాలో స్పష్టం చేసి, పరిష్కరించాల్సిన కేంద్రం.. కావాలని నాన్చుతోంది. అధికారులు కూడా స్పష్టత ఇవ్వడం లేదు. హైదరాబాద్‌లో వసూలయ్యే పన్నులో వాటా కావాలని, విభజన చట్టాన్ని సవరిం చాలని ఏపీ చెప్తున్నది. కీలకమైన విద్యుత్తు సంస్థల బకాయిలు, కృష్ణా జలాల అంశాలను కేంద్రం ఈ ఎజెండాలో చేర్చలేదు. అయితే జగగన్ సిఎం అయిన తొలినాళ్లలో కలసి సమస్యలు పరిష్కరించుకుంటామని చెప్పారు. కెసిఆర్ ఇచ్చిన విందులో చెట్టాపట్టాలు వేసుకుని స్నేహగీతం పాడారు.కానీ తరవాత విభజన సమస్యలపై ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. కొన్ని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించు కోవడంతో వివాదాలకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చు. ఉభయులు ఓ అంగీకారానికి రావడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారం దక్కగలదు. కానీ అలా జరగడం లేదు. జగన్ సిఎం అయ్యాక కెసిఆర్‌తో కలసి సమస్యలను ఉభయులం కలసి పరిష్కరించుకుంటామని అన్నారు. కానీ అలా జరగడం లేదు. ఎందుకనో ఇద్దరూ మొండికేసారు. కృష్ణా జలాల వివాద అంశంపై ఎటూ తేలడం లేదు. కొత్తగా పోలవరం ముంపు సమస్య వచ్చింది. విలీన మండలాలపై మళ్లీ మడతపేచీ వస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఏపీకి దక్కాల్సిన న్యాయమైన వాటాకు తెలంగాణ గండి కొడుతోందని సర్వోన్నత న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు ఇటీవలి జలవివాదాల నేపథ్యంలో తెలంగాణ అధిక నీటిని వాడుకుంటుందని ఎపి ఆరోపించింది. నీటి వాటాలు చెరిసగం అని తెలంగాణ వాదిస్తోంది. ఈ క్రమంలో కేంద్రం గెజిట్ విడుదల చేసింది. అదే సమయంలో కమిటీ వేసింది. ఈ క్రమంలో కలసి పరిష్కరించుకుంటే మంచిదని, అందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి గతంలోనే చెప్పారు. కానీ అలా జరగ రాదని, చట్టబద్ధమైన రీతిలో సమస్య పరిష్కారం కావాలని ఎపి కోరుకుంటోంది. జగన్ ఎన్నికల్లో గెలిచాక ఇరు రాష్ట్రాలముఖ్యమంత్రులూ సత్సంబంధాలే కొనసాగించారు. నదీజలాల విషయంలో కలసి నడుద్దా మని అన్నారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులలో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా కేసీఆర్ కొత్త వివాదం సృష్టించారు. కృష్ణా నీటిలోసగం పంచాలని డిమాండ్ చేశారు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# చేరికలకు ప్రాధాన్యం ఇస్తున్న పార్టీలు

### మునుగోడులో చేరికలే లక్ష్యంగా నేతల యత్నాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** మునుగోడుతో ఇప్పుడు తెలంగాణలో మళ్లీ చేరికలకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటువారు అటు..అటువారు ఇటు చేరడంపైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఉప ఎన్నికలో గెలవడం ఎంత ముఖ్యమో అంతగా బిజెపిని మానసికంగా దెబ్బతీయడం కూడా అంతే ముఖ్యంగా కనిపిస్తోంది. ఇదే సందర్భంలో ఇప్పుడు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కూడా అదే పద్దతిలో ముందుకు సాగుతున్నారు. దీంతో బిజెపిలో ఉన్న కాంగ్రెస్ వారు కూడా తిరిగి కాంగ్రెస్‌లోకి పోవడానికి ఆలోచిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర సమితిలో పార్టీ అనే భేదం లేకుండా,వివిధస్థాయిలకు చెందిన ప్రజాప్రతినిధులతో సహా వేలాది మంది రాజకీయ కార్యకర్తలు, వందలమంది ఇతర పార్టీల నాయకులు చేర్చుకోవడంపై దృష్టి సారించారు. అధికారంలో ఉండడం, తిరుగులేని పార్టీగా కొనసాగడం కొంతకాలమో ఉండి అనేకానేక కారణాల వల్ల పార్టీ మారి టీఆర్ఎస్‌లో చేరడం కూడా సహజంగా మారింది. ఇది అనైతికమనే వారు అంటుంటే..రాజకీయ పునరేకీకరణ అన్న అర్థంలో కెసిఆర్ తీసుకుంటున్నారు. పార్టీ మారుతున్నవారి దృష్టిలో తాము మరో పార్టీలో చేరుతున్నామనే భావన కన్నా రాజకీయ ప్రయోజనం ముఖ్యమని గమనించాలి. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులవడం కారణంగా చేరుతున్నారని అంటున్నారు. సాధించుకున్న తెలంగాణను అస్థిరపరచడానికి కూడా వరుస కుట్రలు జరిగాయని కెసిఆర్ వాదనగా ఉంది. వాటన్నింటినీ ఎదుర్కోవడానికి రాజకీయ పునరేకీకరణ అవసరమవుతుందని సిఎం కెసిఆర్ పదేపదే చెబుతున్నారు. తెలంగాణ గెలిచి నిలిచేందుకు అనుసరిస్తున్న వ్యూహంలో భాగంగానే పునరేకీకరణ జరుగుతున్నదని చెబుతున్నారు. విభజించి పాలించు పద్ధతిన టిఆర్ఎస్ పార్టీలను విడదీయడానికీ యత్నిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కూడా అస్థిరపరిచే కుట్ర జరిగిందని కెసిఆర్ బలంగా నమ్ముతున్నారు. అందుకే ఇతర పార్టీల్లో ఎవరు కూడా బలంగా ఉండరాదని విశ్వసిస్తున్నారు. తెలంగాణ బతికి బట్టకట్టదని ప్రచారం జరిగింది. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారి చేరికతో పార్టీ,ప్రభుత్వం మరింత బలపడుతున్నది. ఇటీవల చేరిన వారంతా రాష్ట్ర అభివృద్ధి కోసం తెరాసలో చేరుతున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అమలుపరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమైనామని ప్రకటించారు. మొత్తంగా ఏదేమైనా ఇప్పుడు అంతా టిఆర్ఎస్ చుట్టూ రాజకీయం సాగుతోంది. నల్లగొండ జిల్లా మునుగోడులో గ్రామాల్లో చేరికలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మంత్రి జగదీప్ రెడ్డి ఓ వైపు, రాజగోపాల్ రెడ్డి మరోవైపు చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ లాగే రేవంత్ కూడా పాత కాంగ్రెస్ వాదులను రప్పించే యత్నాల్లో ఉన్నారు. అలాగే టిడిపిలో మిగిలిన వారిని కూడా రప్పించే యత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు మునుగోడు రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది.

## సంపదను సృష్టించేది వైశ్యులే

### అగ్రసేన్ జయంతి ఉత్సవాల్లో దత్తాత్రేయ

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** దేశంలో సంపదను సృష్టించేది వైశ్యులేనని, దాన్ని వాళ్లే సమాజానికి అందిస్తారని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12 అగ్రసేన్ చౌక్ లో ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్, అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్రసేన్ మహరాజ్ 5146వ జయంతి ఉత్సవాలకు బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయతో పాటు హోంమంత్రి మహమూద్ ఆలీ, బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్ గిరీష్ కుమార్, మరికొందరు వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహరాజ్ అగ్రసేన్ విగ్రహానికి నివాళి అర్పించిన బండారు దత్తాత్రేయ....అగ్రసేన్ మహారాజ్ కు హర్యానాలోనూ విగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వైశ్యులు సమాజ సేవలో ముందు ఉంటారన్న ఆయన... అత్యధికంగా జీఎస్టీ చెల్లించేది కూడా వైశ్యులేనని చెప్పారు. ఎంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

## ప్రాణాలు తీసిన ఆట సరదా

### నీటిగుంతలో పడి ముగ్గురు చిన్నారుల మృతి

### పండగపూట మూడు కుటుంబాల్లో విషాదం



**రంగారెడ్డి, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** ఆట సరదా ముగ్గురు చిన్నారుల ప్రాణాలను ముంచేసింది. వెంచర్లలో తీసిన గోతులు ఆడుకుంటున్న పిల్లలను బలిగొన్నాయి. 3 కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఆడుకునేందుకు ఇంట్లో నుంచి వెళ్లిన తమ బిడ్డలు విగతజీవుల్లా మారటాన్ని చూసి.. వారి తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటున్నారు. బతుకమ్మ వేడుకలు, దసరా సెలవుల వేళ షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. పాఠశాలలకు పండుగ సెలవులు రావటంతో ఆడుకునేందుకు వెళ్లిన నలుగురు చిన్నారుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో బాబు ప్రాణాలతో బయటపడ్డాడు. సోలీపూర్‌కు చెందిన అక్షిత్ గౌడ్, ఫరీద్, ఫారిన్ అనే పిల్లలతో పాటు మరో బాబు గ్రామ శివారులోని ఓ వెంచర్‌లో ఆడుకునేందుకు వెళ్లారు. ఇటీవల మట్టి కోసం వెంచర్‌లో గోతులు తీయగా.. ఇటీవల భారీ వర్షాలు పడి అవి పూర్తిగా నిండిపోయాయి. వెంచర్‌లో ఆడుకునే క్రమంలో ఈ గోతుల వద్దకు వెళ్లిన నలుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. నలుగురిలో ఒక బాబు అతి కష్టం మీద బయటికి రాగా.. అక్షిత్, ఫరీద్, ఫారిన్‌లు నీటిలో మునిగిపోయారు.ప్రాణాలతో బయటపడిన బాబు ఊళ్లోకి చేరుకుని గ్రామస్థులకు విషయం చెప్పాడు. విషయం తెలుసుకున్న గ్రామప్రజలు, చిన్నారుల కుటుంబసభ్యులు వెంచర్ వద్దకు పరుగులు తీశారు. గోతిలోకి దిగి వెతకగా ముగ్గురు పిల్లల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇంట్లో నుంచి ఆడుకునేందుకు బయటికి వెళ్లిన తమ బిడ్డలను విగతజీవులుగా చూసిన ఆ తల్లిదండ్రులు గుండెలు బాదుకున్నారు. పిల్లల మృతదేహాల వద్ద వారు రోదిస్తున్న తీరు అక్కడున్న వారితో కన్నీరు పెట్టించింది. ఘటనా స్థలికి చేరుకున్న షాద్‌నగర్ పోలీసులు ప్రమాదంపై విచారణ చేపట్టారు. పిల్లల మృతదేహాలను అక్కడి నుంచి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## రజాకార్లను ఎదరించిన ధీరవరిత చాకలి ఐలమ్మ



### నివాళి అర్పించిన మండలి ఛైర్మన్ గుత్తా

**నల్లగొండ, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నల్లగొండలోని చాకలి ఐలమ్మ భవన్ ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండలి చైర్మన్ మాట్లాడుతూ..వెట్టిచాకిరిని వ్యతిరేకిస్తూ రజాకార్లు, దేశ్ ముఖ్‌లను ఎదురించి పోరాడిన ధీర వనిత ఐలమ్మ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతులను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందాడి సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## రజాకార్లను ఎదరించిన వీరవనిత చాకలి ఐలమ్మ

### ఆమె స్ఫూర్తితోనే తెలంగాణ సాకారం

### నివాళి అర్పించిన మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** నిరంకుశ నిజాం రజాకార్లు, దేశ్ ముఖులను ఎదుర్కొన్న వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటితరానికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఐలమ్మ స్ఫూర్తి తోనే సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శాయంపేట సర్కిల్‌లో గల ఆమె విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్‌కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అన్నారు. అదే స్ఫూర్తిని సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారు. పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందన్నారు. ఐలమ్మ జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండటం పట్ల సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు గోపి, రాజీవ్ గాంధీ హనుమంతు, కమిషనర్ ప్రావీణ్య, తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల, జగన్ ఇద్దరూ బిజెపి వదిలిన బాణాలే

### విజయమ్మ కూడా బిజెపి డైరెక్షన్‌లోనే నడుస్తోంది

### షర్మిల రాజకీయ విమర్శలు మానకుంటే ఊరుకునేది లేదు

### హెల్త్‌వర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చడం సరికాదు

### అమరావతే రాజధానిగా ఉండాలన్నదే కాంగ్రెస్ విధానం

### మీడియా సమావేశంలో జగ్గారెడ్డి వెల్లడి





**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** షర్మిల బీజేపీ వదిలిన బాణమని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. వైఎస్ అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వైఎస్ అన్న జగ్గారెడ్డి... షర్మిలకు ట్రైనింగ్ ఇచ్చేది ఎవరో సరిగ్గా ఇవ్వండని సెటైర్ వేశారు. బీజేపీని, మోడీని ఎందుకు తిడ్తలేవు షర్మిల... నోరు అదుపులో పెట్టుకో.. వైఎస్ పరువు తీయకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో వున్న సెటిలర్స్ ఓట్లు కాంగ్రెస్‌కు వెళ్లకుండా బీజేపీ డైరెక్షన్లో షర్మిల పనిచేస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. ఆంధ్ర ఓట్లను చీల్చడానికి షర్మిలను రంగంలోకి దింపారన్న ఆయన.. వైఎస్ విజయమ్మ కూడా బీజేపీ డైరెక్షన్ లోనే పనిచేస్తోందని చెప్పారు. ఆ కుటుంబ బాణాలన్నీ బీజేపీ వదిలినవేనని విమర్శించారు. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా కుట్ర చేస్తున్నారన్న జగ్గారెడ్డి.. బీజేపీ వ్యూహంలో పావులే వైఎస్ కుటుంబమని ఆరోపణలు చేశారు. అయినా తాను ఏ పార్టీలో ఉంటే నీకెందుకు షర్మిల అంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. నేతలను తిట్టేందుకే షర్మిల పాదయాత్ర చేస్తోందని,ఆమెకు రాజకీయాలపై అవగాహన లేదని ఘాటుగా విమర్శించారు. షర్మిలనే బాణాలు మార్చినపుడు మేం అనకూడదా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. షర్మిల, వైఎస్ఆర్ కూతురైతే మాత్రం తిడితే ఊరుకుంటామా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ షర్మిల పార్టీ పెట్టుకొని తెలంగాణాలో పర్యటిస్తోందన్న ఆయన.. పార్టీ పెట్టుకున్న లీడర్లు ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కానీ షర్మిల మాత్రం రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. వైఎస్ఆర్ తమ నాయకుడని, వైఎస్సార్ వున్నప్పుడు రాహుల్‌ను ప్రధానిగా చూడాలని కోరుకున్నాడని ఈ సందర్భంగా జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. అన్నాచెలలెలు బాగానే వుంటున్నారు.. వైఎస్ జయంతి, వర్ధంతి రోజున ఇద్దరూ కలిసే శ్రద్ధాంజలి ఘటిస్తున్నారన్న జగ్గారెడ్డి... చెరో బాణంగా బాగానే వున్నారని విమర్శించారు. సంగారెడ్డికి వస్తే పబ్లిక్ ఇష్యూస్ పై మాట్లాడ్డం మానేసి నాపై కామెంట్ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏ పార్టీలో ఉన్నానో ప్రజలకు తెలుసని, వైఎస్సార్‌ను తిట్టిపించేలా వ్యవహరించకు అంటూ వార్నింగ్ ఇచ్చారు. టీఆర్ఎస్ లో పనిచేస్తుంటే.. తనను కాంగ్రెస్ లోకి పిలిచింది, పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించింది వైఎస్ఆరేనని ఆరోపించారు. దీనికి జవాబు చెప్తావా షర్మిళ అంటూ ప్రశ్నించారు. తాను వైఎస్ అభిమానినని.. షర్మిళ ఇదే విధంగా మాట్లాడితే అభిమానులంతా తిడ్తారన్న జగ్గారెడ్డి... వైఎస్ఆర్ చనిపోతే ఆయన కుటుంబ సభ్యులకంటే మా లాంటి అభిమానులే ఎక్కువగా ఏడ్చామన్నారు. వాళ్ళ కుటుంబ సభ్యుల్లో ఎవరు సీఎం కావాలనే ఆలోచనలో వున్నారన్న ఆయన.. తనను గెలికితే బాగోదని, అన్ని విషయాలు బయటపెడతానని హెచ్చరించారు. మీ తండ్రి వైఎస్ కూడా పార్టీలు మారిన విషయం తెలుసుకో అంటూ జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై స్పందించారు. ఇది మంచిపని కాదన్నారు. దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగేఅమరావతే రాజధానిగా ఉండాలన్నది కాంగ్రెస్ నిర్ణయమని, ఎపి కాంగ్రెస్ కూడా దీనికే కట్టుబడి ఉందన్నారు. వైఎస్ బొమ్మ పెట్టుకున్న ఆయన కొడుకు, కూతురు మాత్రం ఆయన ఆశయం కోసం పనిచేయడం లేదన్నారు. షర్మిల ఆనాడు పాదయాత్ర చేస్తూ జగన్ వదిలిన బాణం అని చెప్పిందని.. మళ్ళీ ఇప్పుడు ఇక్కడ దస్తి వేసి వైఎస్ వదిలిన బాణం అని చెబుతోందని జగ్గారెడ్డి విమర్శించారు. ఆనాడు వైఎస్ కూడా కొన్ని తప్పిదాలు చేశారన్నారు. టీఆర్ఎస్‌లో ఉన్న నన్ను కాంగ్రెస్లోకి తీసుకుని పార్టీ ఫిరాయింపులు స్టార్ట్ చేసిందే వైఎస్. పార్టీ మారే ఆలోచన లేనప్పుడే నన్ను కాంగ్రెస్‌లోకి తీసుకున్నారు. షర్మిల ఎందుకు పార్టీ పెట్టిందో ఇక్కడ ఎందుకు తిరుగుతుందో తెల్వదు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తీసి వైఎస్ పేరు పెట్టడం తప్పు. ప్రపంచ వ్యాప్తంగా పేరున్న గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. అలాంటి నిర్ణయాన్ని ఎవరూ అంగీకరించరు. దీన్ని నేను ఖండిస్తున్నా అని పేర్కొన్నారు.

## కెసిఆర్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం

### బిజెపి తీరు అభివృద్ధికి విఘాతం

### పలు కార్యాక్రమాల్లో పాల్గొన్న హరీష్ రావు



**సిద్ధిపేట, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** జిల్లా పర్యటనలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు చిన్నకోడూర్ మండలం రామునిపట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా పంచాయతీ, మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించి డబుల్ బెడ్ రూమ్ గృహ ప్రవేశాల కార్యమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతూ..టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. గ్రామస్తులకు బతుకమ్మ-దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చిన్నకోడూర్ మండలంలోని 73 మహిళా గ్రూపులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున రూ.7 లక్షలు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యాసంగిలో వెనుకమడి ఎండేదని, కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చాక చెక్ డ్యాములు నిండి పక్కా రెండు పంటలు పండుతున్నాయని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 చేశారని, సబ్సిడీ మాత్రం ఎగ్గొట్టారని మంత్రి ఆరోపించారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు రాలేదు. జన్ ధన్ బ్యాంకు ఖాతాలలో డబ్బులు పడ్డది సున్నా అని ఎద్దేవా చేశారు. చైనా, పాకిస్తాన్ దేశాలలో కరువు వచ్చి తెలంగాణ బియ్యంకు డిమాండ్ పెరగడంతో.. కేంద్రం 20 శాతం సుంకం విధించిందని మంత్రి హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల బాయికాడ విద్యుత్ మీటర్లు పెడితే రూ.35 వేల కోట్ల ఇస్తామంటే వద్దంటే వద్దని.. రైతు శ్రేయస్సు ముఖ్యమని సీఎం కేసీఆర్ తేల్చి చెప్పారని మంత్రి గుర్తు చేశారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ

### సిద్దిపేటలో ఘనంగా నివాళి అర్పించిన హరీష్ రావు



**సిద్దిపేట, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక చాకలి ఐలమ్మ అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రానున్న రోజుల్లో ఐలమ్మ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని అన్నారు. ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం మనందరికి గర్వ కారణం అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నాం. ఆమె పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకుని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. సిద్దిపేటలో అన్ని సౌకర్యాలతో ఆధునాతన ధోబి ఘాట్ రజకుల సౌకర్యార్థం నిర్మించాం. రానున్న రోజుల్లో ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రజకులకు పెద్ద ఎత్తున రుణాలు, స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

## రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలి

### ఎంపి కోమటిరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్ మెంట్ వెంటనే మార్చాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై భువనగిరి కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ నిరసనలో బాధితులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... రీజినల్ రింగ్ రోడ్డు సర్వే నిర్వహిస్తే అడ్డుకుంటామన్నారు. హద్దురాళ్లు నాటితే తొలగించాలన్నారు. కేసీఆర్ ఒక్కడు బాగుంటే అది బంగారు తెలంగాణ కాదన్న ఆయన... పేదల ఆస్తులు కాపాడినప్పుడే బంగారు తెలంగాణా అవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ భూముల నుంచే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించేలా చూడాలని కోరారు. రెండు మూడు కోట్లకు ఎకరం భూమి విలువ ఉందని, ఆ విధంగానే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగం పేరుతో మోసం

### డబ్బు పోవడంతో ఆత్మహత్యాయత్నం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** జిల్లాలో ఆర్ఎఫ్‌సీఎల్ బాధితుడు శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆర్ఎఫ్‌సీఎల్ కంపెనీలో జాబ్ ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు మోసం చేశారంటూ గడ్డి మందు తాగాడు. స్థానికులు ఆయనను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగం కోసం దళారులకు 8 లక్షలు ఇచ్చినట్లు శ్రీనివాస్ సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. ఆర్‌ఉద్యోగం ఇప్పిస్తామని.. నెలకు 40వేల జీతం వస్తుందని నమ్మించి..తూం తిరుపతి, తూం నర్సయ్య, తోట సంతోష్ సహా ఆరుగురికి 8లక్షలు ఇచ్చానని శ్రీనివాస్ తెలిపాడు. అప్పులు చేసి మరీ డబ్బులు ఇచ్చానని..అయితే వన్ ఇయర్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన జాబ్ ఇప్పించారని వాపోయాడు. ఈ విషయం తెలిసి నిలదీస్తే వారు స్పందించడం లేదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని.. దీంతో చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు సూసైడ్ నోట్ లో రాశాడు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా దసరా ఉత్సవాలు

**స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం**

**అమ్మవారి సేవలో పాల్గొన్న గవర్నర్ దంపతులు**

**విజయవాడ, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు పదిరోజుల పాటు కొనసాగనున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారు స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారిని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్దంపతులు దర్శించుకున్నారు. వేడుకల్లో పాల్గొంటున్న భక్తులకు ఎలంటి ఇబ్బందులు రాకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో వీఐపీ దర్శనాలను కుదించారు. కాగా, నవరాత్రుల్లో ప్రత్యేక అలంకారాలతో అమ్మవారు దర్శనం ఇస్తారు. తొలిరోజున స్వర్ణకవచాలంకృతంగా భక్తులకు దర్శనమిచ్చారు. తొలిరోజునే అమ్మవారిని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి వచ్చిన గవర్నర్ దంపతులను ఏపీ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఈఓ భ్రమరాంబ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సుమంగళ ద్రవ్యాలను గవర్నర్ దంపతులు సమర్పించారు. బిశ్వభూషణ్ దంపతులతు పండితులు వేదాశ్వీరచనం చేసి పట్టు వస్త్రాలు అందించారు. రాష్ట్ర ప్రజలకు గవర్నర్బిశ్వభూషణ్ హరిచందన్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి తొలిరోజున కనకదుర్గమ్మను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నదని తనను కలిసిన మీడియాతో చెప్పారు. తన కుటుంబంతో పాటు రాష్ట్ర, దేశ ప్రజలపై అమ్మవారు కరుణ చూపాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వీఐపీ దర్శనాలను అధికారులు కుదించివేశారు. కొండపైకి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.



# రూరల్ టెక్నాలజీ పాలసతో ద్వితీయశ్రేణి నగరాలకు మేలు

(మొదటి పేజీ తరువాయి) విస్తరించడం సంతోషకరమైన విషయమన్నారు. ఇక్కడి ఉద్యోగులు అమెరికా కంపెనీలతో పని చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న బీడీ ఎన్టీ ల్యాబ్ భవనం కోసం రూ. 1.50 కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. మూతపడిన సీసీఐని తెరిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు కల్పిస్తామన్న పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. సిమెంట్ వినియోగం పెరిగి ప్రయివేటు పరిశ్రమలు లాభాల్లో నడుస్తున్నాయని గుర్తు చేశారు. సీసీఐని ప్రారంభించడానికి అన్ని అవకాశాలు ఉన్న కేంద్ర నుంచి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు కాశ్మీరంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిపై బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంత్రి కేటీఆర్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్‌లో ఉన్న ఎస్సీ, స్టీ స్పెషల్ కోర్టుతో పాటు ఫ్యామిలీ కోర్టును నిర్మల్ కు తరలించేందుకు ఇంద్రకరణ్ రెడ్డి కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. మంత్రి ఇంద్రకరణ్ వైఖరికి నిరసనగా జిల్లాలోని న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. అంతకుముందు ఆదిలాబాద్ లో ఏర్పాటైన ఐటీ కంపెనీని మంత్రి కేటీఆర్ సందర్శించారు. కంపెనీ ఆధునీకరణకు నిధులు ఇస్తామన్న ఆయన.. ఆదిలాబాద్ లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసి 120మందికి ఉపాధి కల్పించడం సంతోషకరమన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఐటీ టవర్ కోసం 5 ఎకరాల భూమి, రూ. కోటిన్నర నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో టాలెంట్ ను గుర్తించి అవకాశాలు కల్పిస్తామని స్పష్టంచేశారు. సీసీఐ ఫ్యాక్టరీని రీఓపెన్ చేయడానికి చాలా ప్రయత్నాలు చేశామన్న మంత్రి కేటీఆర్... అన్ని రకాలుగా సహకరిస్తామని కేంద్ర సర్కారుకు ఇప్పటికే చెప్పామన్నారు. ప్రైవేటు సిమెంటు కంపెనీలు లాభాల్లో నడిచినపుడు.. అన్ని సౌకర్యాలు ఉన్న సీసీఐను ఎందుకు తిరిగి ప్రారంభించడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశాల్లో ఉన్నవారు ముందుకొస్తే... ఆదిలాబాద్ లో ఐటీని మరింత అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆదిలాబాద్ ఆహ్లాదకరమైన ప్రాంతమన్న మంత్రి... టూరిజంను ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# రెచ్చిపోయిన సైబర్ కేటుగాళ్లు

(మొదటి పేజీ తరువాయి) వాట్సాప్ డీపీని సృష్టించి మోసానికి పాల్పడ్డారు. ఆయన గతంలో తెలంగాణ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించి, ఢిల్లీ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు. ఈనేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో పనిచేస్తున్న శ్రీమన్నారాయణకు జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ఫొటోతో ఉన్న ఫేక్ వాట్సాప్ డీపీ నుంచి ఒక మెసేజ్ వచ్చింది. నేనిప్పుడు ప్రత్యేక సమావేశంలో ఉన్నాను. డబ్బులు అత్యవసరం. ప్రస్తుతం నా దగ్గరున్న కార్డులన్నీ బ్లాక్ అయ్యాయని ఆ మెసేజ్ లో ఉంది. దీన్ని చూసిన శ్రీమన్నారాయణ.. అది నిజంగా జస్టిస్ సతీశ్ చంద్రశర్మ నుంచి వచ్చిన మెసేజేనని భావించి, రూ.2 లక్షలు విలువైన అమెజాన్ గిఫ్ట్ కూపన్లు పంపించాడు. ఆ తర్వాత విషయం బయటపడటంతో సైబర్ నేరస్థులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఎన్టీఆర్ మళ్లీ బతికి వచ్చారు

**టిడిపికి ఊపిరిగా నిలవనున్న హెల్త్ వర్సిటీ ● అన్ని వర్గాలను కూడగట్టి ప్రచారం చేసుకుంటున్న బాబు**

**● అన్ననే తొలగించిన ఘనుడు బాబు అంటూ వైసిపి ఎదురుదాడి ● తాజా ఘటనలతో ఎన్నికలకు ముందే ఎపిలో రాజకీయ సెగలు**

**అమరావతి, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడంపై టిడిపి రాజకీయంగా లబ్ది పొందేందుకు పోరును ఉధృతం చేసింది. అన్నకు అన్యాయం అంటూ రోడ్డున పడి గగ్గోలు పెడుతోంది. ఈ క్రమంలో వైసిపి కూడా ఎదురుదాడితో అన్నకు వెన్నుపోటు ఘటనలు తెరపైకి తీసుకుని రావడంతో చంద్రబాబుపై ప్రతిదాడి చేస్తోంది. మొత్తంగా ఇప్పుడు ఎపిలో రాజకీయం వేడెక్కింది. ఎన్టీఆర్ పేరును మాత్రమే తాము తొలగించామని వైసిపి వాదిస్తూ.. చంద్రబాబు మాత్రం ఎన్టీఆర్‌నే తొలగించారని విమర్శలు అందుకుంది. ఎన్టీఆర్‌ను అవమానించారన్న భావనలో బిజెపి,జనసేన, కమ్యూనిస్టులు ఉన్నారు. దీంతో రాజకీయ సమీకరణాలు వైసిపి ఓ వైపు, మిగతా పార్టీలు మోవైపు అన్నట్లుగా మారాయి. దీనిని అవకాశంగా చేసుకుని టిడిపి అన్ని పార్టీలను కూడగట్టి మళ్లీ బిజెపికి దగ్గరయ్యేలా వ్యూహాత్మకంగా పనిచేస్తోంది. మొత్తంగా ఇప్పుడు ఎవరు అనుకూలం..ఎవరు వ్యతిరేకం అన్న రీతిలో రాజకీయాలు మారాయి. ఎపిలో శాసనసభ ఎన్నికలకు మరో 20 నెలల సమయం ఉండగానే ఇప్పుడు రాజకీయ పోరు వేడెక్కుతోంది. ఓ వైపు అమరావతి రైతుల యాత్రలు, విమర్శలు, యాత్రలపై ప్రభుత్వం ఆంక్షలు సాగుతుండగానే అధికార వైసిపి ఎన్టీఆర్ పేరు తొలగించి తుట్టెను కదిలించింది. దీంతో రాజకీయవేడి అనూహ్యంగా రాజుకుంది. తాజాగా విజయవాడలో హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తోలగించి, డాక్టర్ వైఎస్సార్ పేరు పెట్టడం ఇప్పుడు ఏపీలో రాజకీయ దుమారానికి కారణమైంది. ఈఅంశంపై టీడీపీ క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తుంది. ఓ రకంగా ఎన్నికల వరకు ఈ అంశాన్ని ప్రచారంలో ఉంచాలనేది టీడీపీ ఆలోచనగా కనిపిస్తోంది. అనూహ్యంగా వైసీపీ ప్రభుత్వం ఈనిర్ణయం ఎందుకు తీసుకుందనేది ఎవరికి అంతుపట్టనప్పటికి.. దీని వెనుక రాజకీయ కారణాలు ఉండివుంటాయి. విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు ఏపీ వ్యాప్తంగా కాకరేపుతోంది. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు అంటూ క్లీన్ స్వీప్ చేయాలని వైసీపీ టార్గెట్‌గా పెట్టుకుంది. కుప్పం నుంచే నీ పతనం అంటూ అక్కడి నుంచే ప్రత్యేక కార్యాచరణ మొదలు పెట్టింది. చంద్రబాబు అధికారంలో ఉండగా పులివెందులలో వేలు పెట్టగా,ఇప్పుడు జగన్ ఏకంగా కుప్పంలో కాలు పెట్టారు. సర్వశక్తులు ఒడ్డి వైసీపీని ఓడించడమే టీడీపీ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో రోజురోజుకు ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా తమ వైపే ఉన్నారని వైసీపీ ప్రచారం చేసుకుంటోంది. బటన్ ద్వారా నగదు బదిలీలను అభివృద్ధిగా ప్రచారం చేసుకుంటూ..టిడిపిపై బురదజల్లే ప్రయత్నం ముమ్మరం చేసింది. ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ప్రజల్లో ఉందని, ఇదే తమను వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకొస్తుందని తెలుగుదేశం పార్టీ నమ్ముతోంది. బీజేపీ మాత్రం టీడీపీ, వైసీపీ రెండు పార్టీలపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, తమకు అవకాశం ఇస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నప్పటికి, క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆపార్టీకి అనుకూలంగా లేవనే చెప్పుకోవాలి. పార్టీ పరంగా ఓటు బ్యాంకు ఉన్నప్పటికి.. సొంతంగా కమలం పార్టీ గెలవడం కంటే.. వేరే పార్టీతో పొత్తు పెట్టుకుంటేనే ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి ఎంతో కొంత ప్రయోజనం కలిగే పరిస్థితులు ప్రస్తుతం కనబడు తున్నాయి. ఈ క్రమంలో పార్టీని విస్తరించడానికి గల అవకాశాలను పరిశీలిస్తోంది. ఇక జనసేన పార్టీ మాత్రం కొన్ని జిల్లాల్లో ప్రజాబలం కలిగి ఉన్నప్పటికి, మరికొన్ని జిల్లాల్లో ఆపార్టీకి చెప్పుకోదగ్గ బలం లేదు. ప్రస్తుతం బీజేపీతో పొత్తులో ఉన్నప్ప టికి, ఎన్నికల నాటికి జనసేనాని ప్రయాణం ఎటువైపు ఉంటుంది. లేదా ఒంటరిగా వెళ్తారా అనేది చూడాలి. జనసేన ఒంటరిగా పోటీచేయడానికి కంటే కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి వెళ్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నికల సమయానికి జనసేన తమతో కలిసి వస్తుందనే ఆశతోనే ఉంది. జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా ఎలాగైనా వైసీపీని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే తమ తుది లక్ష్యమంటూ చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనీయ బోనని గతంలోనే వ్యాఖ్యానించారు. ఈవ్యాఖ్యలే తెలుగుదేశం పార్టీతో జనసేన కలిసి వెళ్తుందనే ప్రచారానికి బలం చేకూర్చింది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీచేస్తే వైసీపీకి గట్టిపోటీ తప్పదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అలా కాకుండా ఎవరి దారి వారిదే అన్నట్లు టీడీపీ, జనసేన, బీజేపీ ఒంటరిగా పోటీచేస్తే వైసీపీ అలవోకగా విజయం సాధిస్తుందనే చర్చ వినిపిస్తోంది. టీడీపీ, జనసేన కలవకుండా ఉంటేనే తమకు మేలనే ఉద్దేశంలో వైసీపీ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్నికలకు 20 నెలల సమయం ఉన్నప్పటికి.. టీడీపీ వర్సెస్ వైసీపీ మధ్య ఇప్పటి నుంచే యుద్ధ వాతావరణం నెలకొంది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసం ప్రధాన పార్టీలు తమదైన కార్యచరణను రూపొందించుకుని ముందుకెళు న్నాయి. ఇప్పటికే ఓ వైపు పాలనపై దృష్టిపెడుతూనే, పార్టీ కార్యకలాపాలపై కూడా జగన్ దృష్టి పెడుతున్నారు. అలాగే తాము చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధే తమను గెలిపిస్తాయని వైసీపీ నమ్ముతోంది. దీనినే ప్రచార అస్త్రంగానూ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల కోసం వివిధ పథకాలను అమలు చేస్తూ.. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి ఆర్థిక డబ్బును జమచేస్తున్నామని, ఇదే తమ ఓటుబ్యాంక్ అన్నరీతిలో ప్రచారం చేసుకుంటోంది. అయితే ప్రభుత్వ ప్రచారానికి ధీటుగా ప్రతిపక్ష టీడీపీతో పాటు ఇతర విపక్ష పార్టీలు బీజేపీ, జనసేన కూడా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను హైలెట్ చేయడంతో పాటు, వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, హత్యలు, అమరావతి రాజధాని పై నిర్లక్ష్యం, మూడు రాజధానుల వెనక ఉన్న మోసం తదితర అంశాలను ప్రచారంచేస్తోంది. ప్రతిపక్షాలు. అధికార, ప్రతిపక్షాలు పోటీపోటీగా తమ అజెండాతో ముందుకెళ్తున్న క్రమంలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్నరీతిలో సెగ తగులుతోంది.


# తెలంగాణలో కరెంటు కష్టాలకు చరమగీతం

(మొదటి పేజీ తరువాయి) నుండి నేడు 24 గంటల ఉచిత విద్యుత్తు పొందేలా చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. 2014 నుండి 7.93 లక్షల వ్యవసాయ విద్యుత్తు సర్వీస్‌లు విడుదల య్యాయి. రైతన్ననికి ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంతో వ్యవసాయ రంగానికి 36,890 వేల కోట్లు సబ్సిడీగా ప్రభుత్వం అందించింది. గత 8 సంవత్సరాల లో అన్ని వర్గాలకు 37,099 కోట్లతో సరఫరా పంపిణీ వ్యవస్థలకు బలోపేతం చేయడంతో రాష్ట్రంలోని వినియోగదారులందరికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నది. 2014 నుండి సంవత్సరాల లో ట్రాన్స్కో ద్వారా 400 కే.వి సబ్స్టేషన్లో 17, 200 కేవీ సబ్స్టేషన్లు 48, 132 కెవి సబ్ స్టేషన్లు 72, ఈహెచ్ టి సబ్ స్టేషన్లు 137, 11107 అఐఓ ఈ హెచ్ టి లైన్ , డిస్కంల ద్వారా 33/11 కెవి సబ్ స్టేషన్ 1038 లు 3.65 లక్షల డిటిఆర్ లను నిర్మించి విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థలను పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా పటిష్ట పరచడం జరిగినది. 14160 మెగావాట్లు పిక్ డిమాండ్ ను కూడా మీట్ చేయడం జరిగినది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రం పరస్పర పనులను పవర్ హాలిడే ఇబ్బందులు పడ్డ పరిశ్రమలు నేడు 24 గంటల విద్యుత్ తో పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తున్నది. తలసరి విద్యుత్ వినియోగ వృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది 2014లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1110 యూనిట్లు ఉంటే 2021 నాటికి 2012 యూనిట్లుకు చేరింది. జాతీయ తలసరి విద్యుత్ వినియోగం 73శాతం అధికంగా ఉంది ఇది రాష్ట్ర ప్రగతికి నిదర్శనం. ÷ాష్ట్రంలో 2.47శాతం అతి తక్కువ సరఫరా నష్టాలతో తర్వాత 99.98 శాతం ట్రాన్మిషన్ అవైలబిలిటీ తో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఘనత సాధించింది. రాష్ట్రం ఏర్పడే నాటికి 16.06శాతం ఉన్న టి అండ్ డి నష్టాలను 11.01శాతం తగ్గించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడే నాటికి సోలార్ విద్యుత్ లో సామర్థ్యం 73 మెగావాట్లు ఉంటే నేడు అది 4950 మెగావాట్లకు చేరింది. ఒకపక్క విద్యుత్ ఉత్పత్తి చర్యలు తీసుకుంటూ మరోపక్క సరఫరా పంపిణీ ప్రాధాన్యతనిస్తుంది.ల్గ÷తులకు ఉచిత విద్యుత్ తో పాటు 101 యూనిట్ల వరకు ప్రతి నెల 59 66 42 మంది ఎస్సీ వినియోగదారులకు, 321 736 మంది ఎస్టీ వినియోగదారులకు 2017 నుండి ఇప్పటివరకు 656 కోట్ల విలువగల విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం అయినది 29365 నాయి బ్రాహ్మణులకు సెలూన్ లకు 56616 లాండ్రీ షాపులకు ప్రతినెల 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నది. 66 67 పౌల్టీ యూనిట్స్, 491 పవర్‌లూమ్స్‌కు యూనిట్ కి రెండు రూపాయల సబ్సిడీ ఇస్తుంది.

# శక్తిపూజకు మూలం శరన్నవరాత్రి

**తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి పూజలు**

**దేశంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధమైన ఆచారం**




**విజయవాడ, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది.దసరా నవరాత్రి వేడుకలను దేశం నలుమూలలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రీతిలో జరుపుకొంటారు. దేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో దసరా వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయి. పశ్చిమబెంగాల్, ఒడిశా, అసోం రాష్ట్రాల్లో ఊరూరా దేదీప్యమానమైన అలంకరణలతో దేవీ మండపాలు పెద్దసంఖ్యలో కనిపిస్తాయి. దశమినాడు కాళీమాతను పూజిస్తారు. కోల్‌కతాలో కొలువుతీర్చిన దేవీవిగ్రహాలను నవరాత్రుల చివరిరోజున హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. ఇంటి గోడలపై శ్రీచక్రం, త్రిశూలం, శక్తి ఆయుధం చిత్రాలను పసుపుతో చిత్రించి, అలంకరిస్తారు.సమీపంలోని పొలం నుంచి తీసుకు వచ్చిన మట్టితో వేదిక ఏర్పాటు చేసి, దానిపై గోధుమలు, బార్లీ గింజలను చల్లి, దానిపై నీటితో నింపిన మట్టి కుండను పెట్టి, అందులో పోకచెక్క లేదా రాగి లేదా వెండి నాణెళ్లిన్ని వేస్తారు. ఆ మట్టికుండనే దేవీ ప్రతిరూపంగా భావించి పూజిస్తారు. అష్టమి రోజున హోమం చేసి, దశమి రోజున నిమజ్జనం చేస్తారు.దశమి తర్వాత వచ్చే పున్నమి వరకు జరిగే 'గర్భా' వేడుకల్లో మహిళలు నృత్యగానాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొంటారు.

# నేటినుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మతో తొలిగా ఉత్సవాలు మొదలయ్యాయని ప్రతీతి**

**మాడవీధుల్లో కనువిందు చేయనున్న వాహనసేవలు**

**రోజుకో సేవలో విహరించనున్న స్వామివారు**

**చక్రస్నానంతో ముగియనున్న ఉత్సవాలు**



**తిరుమల, సెప్టెంబర్ 26 (సమ సమాజం):** తిరుమలేశుని ఆలయంలో నిత్యకళ్యాణం-పచ్చతోరణంగా జరిగే బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈ నెల 27 నుంచి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగబోతున్నాయి. కరోనా తరవాత తొలిసారి మాడవీధుల్లో మళ్లీ బ్రహ్మోత్సవ శోభ కనువిందు చేయనుంది. ఈ బ్రహ్మోత్సవాన్ని సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడే జరిపించినట్లు భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది. బ్రహ్మదేవుడు స్వయంగా ఆరంభించిన ఉత్సవాలు కావటంతో, ఇవి 'బ్రహ్మోత్సవాలు' అయ్యాయని అంటారు. మరో వ్యాఖ్యానం ప్రకారమైతే- నవాహ్నిక దీక్షతో, నవబ్రహ్మలు తొమ్మిది రోజులు జరిపించే ఉత్సవాలు కాబట్టి ఇవి 'బ్రహ్మోత్సవాలు' అని కూడా అంటారు. తిరుమలలో జరిగే మిగిలిన ఉత్సవాలతో పోలిస్తే, ఇవి చాలా పెద్దయెత్తున జరిగేవి కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటారనీ ఇంకొందరి భావన. ఈ ఉత్సవాలన్నీ పరబ్రహ్మస్వరూపుడైన శ్రీవారికి చేసే గొప్ప ఉత్సవాలు కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటున్నారని మరికొందరి భావన. బ్రహ్మోత్సవాలు తొలిరోజున జరిగే 'ధ్వజారోహణం'తో మొదలవుతాయి.ఈ క్రమంలో మంగళవారం ఉదయం స్వామివారికి సుప్రభాత, తోమాలసేవలు జరిగాక శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి ఏకాంతంగా తిరుమంజన ప్రక్రియ చేసి, నైవేద్యం సమర్పిస్తారు. ఆలయసన్నిధిలోని ధ్వజస్తంభంమీద పతాకావిష్కరణ చేస్తారు. స్వామివారి వాహనం గరుడుడు కాబట్టి, ఒక కొత్త వస్త్రంమీద గరుడుడి బొమ్మ చిత్రీకరించి సిద్ధంగా ఉంచుతారు. దీన్ని 'గరుడధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేస్తారు. గరుడధ్వజపటాన్ని ఊరేగించి, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, ఉత్సవ మూర్తులైన భోగ శ్రీనివాసుడు, శ్రీదేవి, భూదేవిల సమక్షంలో- గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి పైకి చేరుస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే గరుడ పతాకమే- సకల దేవతలకు స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రం. అష్టదిక్పాలకులు, భూత, ప్రేత, యక్ష, రాక్షస, గంధర్వగణాలకూ ఇదే ఆహ్వానం. ఈ ఆహ్వానం అంది విచ్చేసిన దేవ, రాక్షసగణాలకు, వారివారి నిర్ణీత స్థలాలను కేటాయించి, పద్ధతి ప్రకారం, వారి నియమాల ప్రకారం నైవేద్యం రూపంలో బలిని సమర్పిస్తారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభమవుతాయి.ధ్వజారోహణం తర్వాత, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామిని పుష్పమాలాలంకృతుల్ని చేసి, వాహన మంటపంలో ఉన్న పెద్ద శేష వాహనంపై ఊరేగిస్తారు. అనంతరం ఉత్సవమూర్తులను రంగనాయక మంటపంలో విశ్రమింపజేస్తారు. స్వామి శేషతల్పశాయి. ఆయన కొలువున్న కొండ- శేషాద్రి. అందుకే ఏడు తలలున్న పెద్ద శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైనదిగా పరిగణిస్తారు. మొదట్లో ఈ పెద్ద శేషవాహనాన్ని తొమ్మిదోరోజు ఉదయంపూటనే ఊరేగింపునకు వినియోగించేవారు. పెద్ద శేషవాహనాన్ని ఆదిశేషుడికి ప్రతీకగా భావిస్తే, చిన్న శేషవాహనాన్ని 'వాసుకి'కి ప్రతీకగా పరిగణించటం కద్దు. రోజూ సాయంత్రం వేళలో స్వామివారిని హంస వాహనంమీద వూరేగిస్తారు. ఈ హంసవాహనం మీద స్వామి, విద్యాలక్ష్మిగా వూరేగటం విశేషం. మూడోరోజు ఉదయం శ్రీవారికి సింహ వాహనసేవ జరుగుతుంది. ఆ సమయంలో స్వామివారు వజ్రఖచిత కిరీటంతో, సకల ఆభరణాలతో అలంకృతమయి ఉంటారు. జంతుజాలానికి రాజైన సింహాన్ని మృగత్వానికి ప్రతీకగా భావిస్తారు. ప్రతిమనిషి తనలోని మృగత్వాన్ని సంపూర్ణంగా అణచి ఉంచాలనీ తలపైన ఆదిదేవుడిని ధరించాలనీ చెప్పే ప్రతీకగా ఈ సింహవాహనంపై స్వామివారు ఊరేగుతారని భక్తులు భావిస్తారు. ఆరోజు రాత్రి స్వామివారు తన ఉభయ దేవేరులతో కలిసి, అచ్చమైన భోగశ్రీనివాసునిగా ముత్యాలపందిరి వాహనంపై తిరువీధులలో ఊరేగుతారు. నాలుగోరోజు ఉదయం, స్వామివారు తన కల్పవృక్ష వాహనంలో భక్తులకు దర్శనం ఇస్తారు. కామితార్థ ప్రదాయినిగా కల్పవృక్షానికి మన పురాణ, ఇతిహాసాలలో ఓ విశిష్ట స్థానం ఉంది. ఆ కల్పవృక్షాన్ని సైతం తన వాహనం చేసుకోగలిగిన శ్రీవారు భక్తుల కొంగు బంగారమన్నది వేరుగా చెప్పేదేముంది! ఆరోజు సాయంత్రం, సర్వభూపాల వాహనంమీద స్వామివారి వూరేగింపు, భక్తులకు కనులవిందుగా సాగుతుంది. బ్రహ్మోత్సవాలలో అయిదోరోజున, స్వామివారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ అవతార వూరేగింపు విధానానికి ఓ ప్రత్యేకత ఉంది. మిగిలిన అన్ని వాహనసేవలూ స్వామివారి ఆలయంలోని వాహన మండపంలో ఆరంభమైతే, మోహినీ అవతార వూరేగింపు శ్రీవారి ఆలయంనుంచే పల్లకీపై ఆరంభమవుతుంది. మోహినీ అవతారంలో ఉన్న స్వామి వజ్రాలు, రత్నాలు పొదిగిన హారాన్ని ధరించి, తన కుడిచేతితో చిలుకను పట్టుకొని ఉంటారు. ఈ హారాన్నీ, చిలుకనూ స్వామివారి భక్తురాలైన శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ (గోదాదేవి) నుంచి తెచ్చినట్లుగా చెప్తారు. స్వామివారి ప్రధాన వాహనం గరుడుడు. అయిదోరోజు రాత్రి జరిగే ఈ సేవకు ఒక ప్రత్యేకత ఉంది. ఏడాదిలో అన్నిరోజులూ ధ్రువబేరానికి అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ మాలలను గరుడవాహన సేవ రోజున మాత్రం ఉత్సవమూర్తి మలయప్పస్వామికి అలంకరింపజేస్తారు. అలాగే ఈరోజునే, శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రజల తరఫున ముఖ్యమంత్రి సమర్పించే నూతన వస్త్రాలను స్వామివారు స్వీకరిస్తారు. గరుడ వాహనసేవలో స్వామి సరసన దేవేరులు ఉండరు. ఆరోజు ఉదయం, హనుమద్వాహనసేవ జరుగుతుంది. హనుమంతుడు, శ్రీరాముని నమ్మినబంటు. త్రేతాయుగంలో తనకు అపార సేవలందించిన ఆ భక్తుడిని తాను మర్చిపోలే దంటూ, ఆ బంటుకు మళ్ళీ తన సేవాభాగ్యం కలిగించే దివ్య దృశ్యం ఇది.

# కమలం వాడింది

(మొదటి పేజీ తరువాయి) మునుగోడు నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అమవాస్య పున్నానికి నియోజకవర్గంలోకి అడుగుపెట్టే రాజగోపాల్‌రెడ్డి ప్రజలకు సేవచేసేందుకు రాజకీయాలలోకి రాలేదని, తన వ్యక్తిగత ప్రయోజనాలకోసమే రాజకీయాలలోకి వచ్చాడని ఎద్దేవ చేశారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి అమ్ముడుపోయే వ్యక్తి కావాలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలో నియోజకవర్గ ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. ఇదిలా ఉంటే ఈటల రాజేందర్ మునుగోడు నియోజకవర్గంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ తెచ్చింది కేసీఆర్ ఐనా ఇచ్చింది కాంగ్రెస్ అని అన్నారు. ఇచ్చినొల్లకు కాకుండా తెచ్చినొల్లకే ఓటు వేశారని, అలాగే సంక్షేమ పథకాలు టీఆర్ఎస్ పార్టీ ఇచ్చినా, రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే ఇవన్ని సాధ్యమైనాయి కాబట్టి ఎవరివల్ల లబ్ధి కలిగితే వారికే ఓటు వేస్తారని ఈటల జోష్యం చెప్పారు.


**ప్రభుత్వ పథకాలు అమలైతే, తన రాజీనామాతోనే సాధ్యమైంది అని చెప్పే ప్రయత్నంలో రాజగోపాల్‌రెడ్డి**

**ఈ విషయాన్ని పసిగట్టిన టీఆర్ఎస్**

రాజీనామా చేసిన కొన్ని రోజులకే రాజగోపాల్‌రెడ్డి ఓ వాదాన్ని ఎత్తుకున్నారు. నా రాజీనామాతోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయి. సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి అని చెప్పడం మొదలుపెట్టారు. రాజగోపాల్‌రెడ్డి ఎత్తుగడలో భాగంగా ఇలాంటి కారుకూతలు కూస్తున్నాడని ప్రజలు భావించారు. అప్పటికే మూడున్నర సంవత్సరాలు కాలక్షేపం చేశాడనే ఆగ్రహంతో ఉన్న ప్రజల నమ్మలేదు. కాని టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. హుజురాబాద్ బైపోల్ నేపథ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. కాని ఈటలపై సానుభూతి పవనాల కారణంగా దళిత బంధు వంటి పథకాలు ఓట్ల రూపంలో ఫలించలేదు. అలాంటి పరిస్థితి మునుగోడులో ఉత్పన్నం కాకపోయినా కొంత అనుమానం వ్యక్తం చేస్తుంది ప్రభుత్వం. మునుగోడులో ఆ పరిస్థితికి భిన్నం అయినా ప్రభుత్వం వెనకడుగు వేస్తుంది. కారణం నా వల్లే పథకాలు అమలౌతున్నాయని రాజగోపాల్ ఊదరకొట్టడం తో అమలు కావలిసిన పథకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇదే అంశాన్ని ఉప ఎన్నికలలో ఆయుధంగా చేసుకోవాలని రాజగోపాల్‌రెడ్డి చూస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకొని పరిస్థితిలో రాజగోపాల్‌రెడ్డితో పాటు ఈటల రాజెందర్ సోమవారం ప్రెస్ మీట్ పెట్టి పథకాల అమలు జరగటం లేదని, కావాలనే ఆపివేశారని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ ఎత్తులను చిత్తు చేసేందుకు టీఆర్ఎస్ సక్సెస్‌ఫుల్‌గా ముందుకు వెళుతుంది.




# చలన చిత్రం





## చిత్రాల షూటింగ్‌లో మళ్లీ బిజీ అయిన ప్రభాస్

### 2న అయోధ్యలో ఆదిపురుష్ టీజర్ లాంచ్

ప్యాన్ ఇండియా స్థాయిలో వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నాడు ప్రభాస్. వాటిలో ముందుగా రాబోయేది మాత్రం ఓం రౌత్ తీస్తోన్న 'ఆదిపురుష్'. ఇప్పటికే షూట్ కూడా పూర్తయిన ఈ త్రీడీ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది. రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ రాముడిగా నటిస్తున్నాడు. దీంతో రాముడి జన్మస్థలమైన అయోధ్యలో మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నారని టాక్. అక్టోబర్ 2న టీజర్‌ని లాంచ్ చేసి ప్రమోషన్ స్టార్ట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు దసరా సందర్భంగా అక్టోబర్ 5న ఢిల్లీలోని రామ్ లీలా గ్రౌండ్స్‌లో జరిగే రావణ దహన కార్యక్రమంలో ప్రభాస్ పాల్గొనబోతున్నాడు. ప్రభాస్‌కు జంటగా సీత పాత్రలో కృతి సనన్ నటిస్తుండగా రావణుడిగా సైఫ్ అలీఖాన్ కనిపించనున్నాడు. వచ్చే యేడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 12న సినిమాను విడుదల చేయబోతున్నారు. ఇక తన పెదనాన్న కృష్ణంరాజు మరణంతో తీవ్ర విషాదంలో ఉన్నాడు ప్రభాస్. అయితే తన కారణంగా షూటింగ్స్‌కు ఇబ్బంది కలగకూడదని తిరిగి ఇటీవల 'సాలార్' మూవీ సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో లీక్ అయ్యాయి. ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీతో పాటు నాగ్ అశ్విన్ రూపొందిస్తోన్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'ప్రాజెక్ట్ కె' కూడా షూటింగ్ స్టేజ్‌లో ఉంది. ఇక వచ్చే నెల 23న ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఈ రెండు చిత్రాల నుంచి అప్‌డేట్స్‌తో పాటు న్యూ లుక్స్‌ను రిలీజ్ చేసే అవకాశాలున్నాయి. మొత్తానికి అక్టోబర్‌లో ప్రభాస్ ఫ్యాన్స్‌కు ట్రిపుల్ ట్రీట్ గ్యారెంటీ.


## అల్లు శిరీష్‌కు కలిసిరాని కాలం

సినీ ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ ఉంటే చాలు స్టార్ అయిపోవచ్చు అని చాలా మంది అనుకుంటుంటారు. కానీ అందరి విషయంలో అది జరుగదు. ఇక్కడ బ్యాక్‌గ్రౌండ్ ఒక్కటే ఉంటే సరిపోదు. నటన రావడంతో పాటు అదృష్టం కూడా ఉండాలి. అలా తన చుట్టూ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నా హీరోగా మాత్రం నిలబడలేక పోతున్నాడు అల్లు శిరీష్. తండ్రి స్టార్ ప్రొడ్యూసర్, అన్న పాన్ ఇండియా స్టార్.. అయినా కాని అల్లు శిరీష్‌కు అదృష్టం కలిసి రావడంలేదు. ఇప్పటి వరకు ఈయన ఆరు సినిమాల్లో నటించాడు. ఆ ఆరు సినిమాలు ఒకదానికొకటి సంబంధంలేకుండా విభిన్న జానర్‌లో తెరకెక్కినవే. అయితే ఈ ఆరింట్లో కొత్తజంట, శ్రీరస్తు శభమస్తు చిత్రాలు మాత్రమే హిట్లుగా నిలిచాయి. అల్లు శిరిష్ ఎన్ని ప్రయోగాలు చేసిన కమర్షియల్‌గా మాత్రం సక్సెస్ సాధించలేకపోతున్నాడు. ఈ క్రమంలో అందరికి ఇష్టపడే రోమ్-కామ్ జానర్‌లో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. ఈ చిత్రానికి గతంలో ప్రేమ కాదంట టైటిల్‌ను అనుకున్నారు. పోస్టర్‌లను కూడా విడుదల చేశారు. అయితే తాజాగా ఈ సినిమా పేరు మారుస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి ఊర్వశివో రాక్షసివో అనే కొత్త టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ ఓ రొమాంటిక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. అంతేకాకుండా ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 29న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని క్రియేట్ చేశాయి. రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శిరీష్‌కు జోడీగా అను ఇమాన్యూయేల్ హీరోయిన్‌గా నటిస్తుంది. జీఏ-2 పిక్చర్స్, శ్రీ తిరుమల ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని నవంబర్ 4న విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




## హర్రర్ కామెడీతో జిన్నా మూవీ

గతేడాది 'మోసగాళ్ళు' సినిమాతో భారీ ఫ్లాప్‌ను సాధించిన మంచు విష్ణు ఈ సారి ఎలాగైనా 'జిన్నా'తో మంచి కంబ్యాక్ ఇవ్వాలని ఉన్నాడు. ఇషాన్ సూర్య దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం హార్రర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కింది. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా తాజాగా ఈ చిత్రం పోస్ట్ పోన్ కానున్నట్లు తెలుస్తుంది. దసరా బరిలో ఇప్పటికే 'గాడ్‌ఫాదర్', 'ది ఘోస్ట్' చిత్రాలు విడుదల కానున్నట్లు అఫిషియల్‌గా ప్రకటన వచ్చింది. ఇక ఈ రెండు చిత్రాలకు ప్రస్తుతం విపరీతమైన బజ్ ఉంది. ఈ క్రమంలో జిన్నా చిత్రాన్ని రిలీజ్ చేయడం కరెక్టు కాదని మేకర్స్ భావించారట. దాంతో జిన్నా చిత్రాన్ని రెండు వారాలు పోస్ట్ పోన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా అక్టోబర్ 21న ఈ చిత్రాన్ని విడుదల చేయాలనున్నారట. ఈ చిత్రంలో విష్ణుకు జోడీగా సన్నిలియోన్, పాయల్ రాజ్‌పుత్‌లు నటించారు. ప్రముఖ రచయిత, నిర్మాత కోనవెంకట్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు క్రీయేటీవ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరి స్తున్నాడు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అవ ఎంటర్ టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తుంది.



## రామసేతుపైనే అక్షయ్ ఆశలు

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్షయ్‌కుమార్ ఏ స్టార్ హీరోకు సాధ్యం కాని విధంగా ఏడాదికి నాలుగైదు సినిమాలను చేస్తుంటాడు. ప్రస్తుతం అక్షయ్ చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. అయితే గత కొంత కాలంగా ఈయన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోతున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ఈయన నటించిన నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. అందులో మూడు థియేటర్ రిలీజ్ కాగా ఒకటి ఓటీటీలో విడుదలైంది. అయితే ఇందులో ఏ ఒక్కటి కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయాయి. దాంతో అక్షయ్‌కుమార్ ఆశలన్ని ప్రస్తుతం రామ్‌సేతు సినిమాపైనే ఉన్నాయి. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 25న విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ వరుసగా అప్‌డేట్‌లను ఇస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ మూవీ గ్లింప్స్‌ను విడుదల చేశారు. రామ్‌సేతును కాపాడటానికి మన దగ్గర మూడురోజులే ఉన్నాయి అని అక్షయ్‌కుమార్ డైలాగ్‌తో టీజర్ మొదలైంది. టీజర్ మొత్తం యాక్షన్ సీన్లతో ఆసక్తికరంగా సాగింది. చేసింగ్ సీన్లు, ÷రిరగ్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. టీజర్‌తోనే చిత్రబృందం సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేసింది. టాలీవుడ్ యాక్టర్ సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి అభిషేక్ శర్మ దర్శకత్వం వహించాడు. అక్షయ్‌కుమార్‌కు జోడీగా జాక్వెలీన్ ఫెర్నాండేజ్, నుశ్రత్ భారుచ్చా హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రంలో అక్షయ్‌కుమార్ పురావస్తు శాస్త్రవేత్తగా కనిపించనున్నాడు. అమెజాన్, లైకా సంస్థలతో కలిసి విక్రమ్ మల్హోత్రా, అరుణ భాటియా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in